# పార్లమెంట్ పదజాలం - పాలిటి



ఎజెండా, ఫ్లోర్ క్రాసింగ్, గ్యాలప్ పోల్, హార్స్ ట్రేడింగ్, కార్పెట్ బెగ్గింగ్, రెఫరెండం, రీకాల్, ఎగ్జిట్ పోల్, సేపాలజీ

గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగుల ప్రత్యేకం 2.0

## పార్లమెంటరీ పారిభాషిక పదాలు :

1. **ఎజెండా :** సభలో చర్చించుటకు ముందుగానే నిర్ణయించబడే కార్యక్రమాల పట్టికే "ఎజెండా" ఏ రోజు ఏ మంత్రి ఏ బిల్లు ప్రవేశపెడతారో ఏ సవరణలు, ఏ ప్రతిపాదనలు ఉన్నాయో ప్రధాన పక్ష నేతలకు ఎవరికి అడిగే అవకాశం ఇస్తారో ముందుగానే నిర్ణయించబడేది దానికనుగుణంగా సభ కార్యక్రమాల నిర్వహణ జరుగుతుంది.

**2. కార్పెట్ క్రాసింగ్:** అధికార పార్టీకి చెందిన సభ్యులు ప్రతిపక్ష పార్టీలోకి మారడాన్ని కార్పెట్ క్రాసింగ్‌గా పేర్కొంటాము.

**3. ఫ్లోర్ క్రాసింగ్:**ప్రతిపక్ష పార్టీలకు చెందిన సభ్యులు అధికారపక్ష పార్టీలోకి మారటాన్ని ఫ్లోర్ క్రాసింగ్ గా పేర్కొంటాము.

**4. క్రాసింగ్ :** ఒక ప్రతిపక్ష పార్టీ నుండి మరో ప్రతిపక్ష పార్టీలోకి మారటంను అనగా సాధారణంగా జరిగే రాజకీయపార్టీల మార్పిడులను క్రాసింగ్‌గా పేర్కొంటాము.

**5. కార్పెట్ బెగ్గర్ :** ఒక స్థానికేతర అభ్యర్థి, స్థానిక అభ్యర్థిపై ఎన్నికల్లో పోటీచేసి ఎన్నిక కావాలని కోరటాన్ని కార్పెట్ బెగ్గర్ గా పేర్కొంటాము.

**6. స్నాప్ పోల్ :** ఒక సభ యొక్క పదవీ కాలం ముగియటానికి ముందు శాసనసభ (లేదా) పార్లమెంటును రద్దు చేసి ప్రజాతీర్పును కోరుతూ జరిపే ముందస్తు ఎన్నికలే – "స్నాప్‌పోల్".

**7. ఎగ్జిట్ పోల్ :** సాధారణ ఎన్నికల సమయంలో ఓటు వేసిన తర్వాత ఫలితాలకు ముందు ఓటర్ల మనోభావాలను, అభిప్రాయాలను తెలుసుకొని ఎన్నికల ఫలితాలను ముందుగానే అంచనా వేయటంను ఎగ్జిట్‌పోల్‌గా పేర్కొంటాము.

**8. గ్యాలప్ పోల్ :**

- అమెరికాకు చెందిన డా॥ గ్యాలప్ ఈ పద్ధతిని ప్రవేశపెట్టారు.
- సాధారణ ఎన్నికల కంటే ముందు జరిపే ఎన్నికల సర్వే గ్యాలప్ పోల్.
- ఎన్నికల్లో ఏ అంశాలు ప్రాధాన్యత వహిస్తున్నాయో పరిశీలించి ఆయా అంశాల పట్ల ప్రజల మనోభావాల్ని ఇంటర్వ్యూ పద్ధతిలో తెలుసుకొని ఎన్నికల ఫలితాలను ముందుగానే అంచనా వేయటమే "గ్యాలప్ పోల్".

www.shineindiarktutorial.com

**9. సెఫాలజి:** ఎన్నికలు, ఓటర్ల ప్రవర్తన, ఎన్నికల ఫలితాలు, ఎన్నికల ఫలితాల పోకడలు, ఎన్నికలపై ప్రభావం చూపే అంశాలు మొదలైన వాటిని శాస్త్రీయంగా అధ్యయనం చేయు శాస్త్రం అనగా ఎన్నికల అధ్యయన శాస్త్రాన్ని సెఫాలజీ గా పేర్కొంటాము.

**10. రెఫరెండం (ప్రజాభిప్రాయ సేకరణ) :**

❖ ప్రత్యక్ష ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఇది ఒకటి.

❖ ప్రజా ప్రాముఖ్యం కలిగిన అంశంపై ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకోవటమే "రెఫరెండం"

❖ ప్రపంచంలో నెపోలియన్ మొదటిసారిగా రెఫరెండం జరుపగా, ప్రస్తుతం స్విట్జర్లాండ్‌లో విరివిగా వినియోగిస్తున్నారు. అమెరికాలోని అనేక రాష్ట్రాల యందు కూడా దీనిని వినియోగిస్తున్నారు.

**11. ఇన్షియేటివ్ (ప్రజాభిప్రాయ నివేదన) :**

❖ ఏదైనా ప్రత్యేక అంశం లేదా చట్టాలపై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవాలని కోరుతూ ప్రజలు ప్రభుత్వానికి, కోరికను నివేదించుటను "ఇన్షియేటివ్" అంటారు.

**12. ప్లెబీసైట్ (ప్రజానిర్ణయ సేకరణ) :**

❖ ప్రభుత్వ చట్టాల్లో గానీ, రాజ్యాంగంలో గానీ సవరణలు చేసే సందర్భంలో ప్రజల నిర్ణయాన్ని తెలుసుకొన కోరడమే "ప్లెబిసైట్"గా పేర్కొంటారు. ఈ విధానం స్విట్జర్లాండ్‌లో అమలులో ఉంది.

**13. రీకాల్ (పునరాయనం) : వెనుకకు పిలుచుట**

❖ అధికారంలో ఉన్న ప్రజా ప్రతినిధులు అసమర్థులుగా (లేదా) తమ బాధ్యతలని సక్రమంగా నిర్వర్తించని సందర్భంలో వారి పదవీ కాలం ముగియటానికి ముందే పదవి నుండి తొలగించటానికి వారిని వెనకకు పిలవటం జరగుతుంది. వారి స్థానంలో నూతన ప్రతినిధుల్ని ఎన్నుకుంటారు.

www.shineindiarktutorial.com

**14. హంగ్ పార్లమెంట్ :**

- పార్లమెంటుకు జరిగిన సాధారణ ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీ సంపూర్ణమైన మెజార్టీని సాధించని సందర్భంలో ఏర్పడే పరిస్థితిని "హంగ్ పార్లమెంట్" లేదా "త్రిశంకు సభ" అంటారు. ఒక వేళ శాసనసభ ఎన్నికల్లో ఈ పరిస్థితి వచ్చినపుడు దాన్ని "హంగ్ అసెంబ్లీ" అంటారు. భారత్‌లో నేటివరకు ఏర్పడిన హంగ్ పార్లమెంటులు

**<u>ఇదివరకు దేశంలో ఏర్పడిన హంగ్ పార్లమెంట్‌లు</u>**

| సంవత్సరం | పార్లమెంట్ |
|---|---|
| 1. 1989 | 9వ పార్లమెంట్ |
| 2. 1991 | 10వ పార్లమెంట్ |
| 3. 1996 | 11వ పార్లమెంట్ |
| 4. 1998 | 12వ పార్లమెంట్ |
| 5. 1999 | 13వ పార్లమెంట్ |
| 6. 2004 | 14వ పార్లమెంట్ |
| 7. 2009 | 15వ పార్లమెంట్ |

**15. హార్స్ ట్రేడింగ్ :**

- పార్లమెంటు లేదా శాసనసభ ఎన్నికల్లో ఏ పార్టీ పూర్తి మెజార్టీ సాధించనపుడు ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజార్టీని సాధించుటకు సభ్యుల కొనుగోలు చేయుటకు జరిపే బేరసారాలను "హార్స్ ట్రేడింగ్" అంటారు.

www.shineindiarktutorial.com


HIT THE BELL ICON
FOR NOTIFICATIONS!
SUBSCRIBE
Use my code
SHINE10
Get 10% Discount!